# మరోసారి కేసీఆరే ముఖ్యమంత్రి



రామగిరి : ఆదివారంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని రూరల్, నవంబర్ 1: రాష్ట్రానికి మరోసారి బీఆర్ఎస్ అధినేత కేసీఆరే ముఖ్య మంత్రి అవుతారని, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ విజయం సాధించబోతున్నారని మున్సి పల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని గోపాల్‌పూర్‌లో మహిళలతో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడారు. 2014కు ముందు, తరువాత జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలన్నారు. మంథని ఎమ్మెల్యేగా, పెద్ద పల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. అదే విధంగా మండలంలోని ఆరెంద, మల్లారం, వెంకటాపూర్, అక్కెపల్లి, పుట్టపాక, నగరంపల్లి, రచ్చపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిలు కనవేన శ్రీనివాస్‌యాదవ్, ఆకుల కిరణ్, సర్పంచ్‌లు మాసిరెడ్డి శ్రీకళ, రోడ్డ మమత శ్రీనివాస్, ఎంపీ టీసీ పెడగ శ్రీనివాస్, అలుగువెల్లి స్వరూప వీరా రెడ్డి, ఐయిలి సత్యనారాయణ ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సునీత, భీముని పుష్పలత వెంకటస్వామి, జడ్పీటీసీ తగరం సుమ లత శంకర్‌లాల్, ఎంపీటీసీ తొంబూరపు సుజాత తిరుపతి, మండలాధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్,జనార్దన్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఐయిలి రవీం దర్, రమేశ్ పాల్గొన్నారు.

**పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి**

మంథని, నవంబర్ 1: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలి పించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ కోరారు. పట్టణంలోని మూడో వార్డు పరిధి అంబే ద్కర్‌నగర్, మార్కెట్ ఏరియాలతో పాటు పలు వా ర్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గం అభివృద్ధికి కారణం పుట్ట మధూకరే అని కొనియాడారు. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ఈ ప్రాంతంలోని ప్రజల రవాణా కష్టాలను దూరం చేయడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. మంథని ప్రాంతం మరింత అభివృద్ధి చెందా లన్నా, సంక్షేమ పథకాలు అందాలన్నా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

**ఇంటింటా బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రచారం**

రామగిరి, నవంబర్ 1: మండలంలోని రత్నాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ రూపొంచింది ఎన్నికల మ్యానిపేస్టోతో గ్రామంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాడెం రాజశేఖర్, సుస్మిత ప్రేమ వివాహం చేసుకోగా వారిని నాయకులు, కార్యకర్తలు ఆశీర్వ దించారు, అదేవిధంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్ రావు ఆధ్వర్యంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఎంపీటీసీ ధర్ముల రాజ సంపత్, ఉప సర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి గడపగ డపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శెంకేసి రవీందర్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కుమార్ యాదవ్, సర్పంచ్ మైదం కుమార్, ఎంపీటీసీ మెడగోని ఉమ రాజన్న ఆధ్వర్యంలో ఆదివారం పేటలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. మంథనిలో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు కర్ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉష కెక్కర్ల, కొవ్వూరి సురేశ్, ఉడుత శంకర్, బొంగురాల రవి, వేగోళపు మల్లయ్య, ఉనుకొండ మధుకర్ రావు, బీఆర్ఎస్ నాయ కులు మైదం జయన్న, కొమురన్న, సంజీవ్, బర్ల శ్రీకాంత్, సందవేన కుమార్, బొగే సతీశ్, కండె కిష్టయ్య, బైన ఓదెలు, పబ్బ రాజ మొగిలి, ధర్ముల సంజీవ్ కుమార్, బెజ్జాల రాములు, జక్కుల ఆశాలు, అబ్బ నరేశ్, అబ్బ సురేశ్, దాసరి మాణిక్ సాయి, నగునూరి శ్రీనివాస్, ఇజ్జగిరి సంపత్, సల్వాల చింటు, బాద్రపు కృష్ణ, పెంచాల అభిలాశ్, పానగంటి ప్రశాంత్, ముక్కెర అక్షయ్, గడ్డం రాజ్ దీపు, పబ్బ సాహిత్, దాసరి రవి, కొరండ్ల కార్తికేయ, బెజ్జాల మల్లేశ్, లింగాల వినోద్, కేశవేన మల్లేశ్, విష్ణు భక్తుల రాజు, విష్ణు భక్తుల వంశీ, బుదారపు వినయ్, కలికోట వెంక టేష్, షఫీక్, అబ్బ చంద్రయ్య, కలికోట రాజేశం, సల్వాల కొమురయ్య, సల్వాల ఐలయ్య, ఉడుత కొమురయ్య, జక్కుల కొమురయ్య, బెజ్జాల రాములు, ముక్కెర మణిదీప్, ధర్ముల శారద, సల్వాల మల్లమ్మ, సల్వాల కోమలత, సల్వాల కొమురమ్మ పాల్గొన్నారు.

**అందుబాటులో ఉండే నాయకుడు మధు**

కమాన్ పూర్, నవంబర్ 1 : ప్రజల బాగో గులు పట్టించుకునేది బీఆర్ఎస్ పార్టీయేనని, అందుబాటులో ఉండే నాయకుడు పుట్ట మధు అని నాయకులు పేర్కొన్నారు. మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటున్న పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి కోరారు. మండలంలోని బాపూజీ నగర్, జూల పల్లి, గుండారం, నాగారం, రొంపకుంట, సిద్ధి పల్లె, పెంచికల్‌పేట్‌లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ప్రచారం చేశారు. అందుబాటులో ఉంటూ ఆదుకునే నాయకుడు పుట్ట మధును గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నీలం సరిత, బొల్లపెల్లి శంకర్ గౌడ్, తాటికొండ శంకర్, ఇటవేన కొమురమ్మ, కొండ వెంకటేశ్, ఎంపీటీసీలు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కోలేటి చంద్రశేఖర్, బోనాల వెంకటస్వామి, నాయకులు ఇనగంటి రామారావు, గుర్రం లక్ష్మీమల్లు, గడప కృష్ణమూర్తి, నీల రాజయ్య, పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీశ్, బొజ్జ రాజసాగర్, బొమ్మ గాని అనిల్ గౌడ్, సాగర్ల పవన్, పోలుదాసరి వినోద్, మేరుగు వెంకటేశ్వర్లు, మేకల సంపత్ యాదవ్, పెండ్లి నారాయణ, నీలం శ్రీనివాస్, రాచకొండ రవి, దండే కనక రత్నం, చిందం తిరు పతి,బాద్రపు మల్లేశ్, కొయ్యడ రవి పాల్గొన్నారు.

**జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం**

ముత్తారం, నవంబర్ 1 : ముత్తారం, ఓడేడ్, అడవిశ్రీరాంపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రచా రం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, బీసీ సెల్ మండల అధ్య క్షుడు చల్ల సమ్మయ్య, యూత్ మండల అధ్యక్షుడు రాగుల సతీశ్, మహిళా విభాగం మండల అధ్య క్షురాలు పప్పు స్వరూప, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పోతుపెద్ది రమణారెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ రాజిరెడ్డి, నాయకులు అలువోజు రవీందర్, నెరెళ్ల రమేష్, నిమ్మతి రమేశ్, ఎర్రబెల్లి పాపారావు, సంకే కుమార్, సుమలత రాములు, శ్రీలత శ్రీని వాస్, దుబాసి దేవేంద్ర శ్రీనివాస్, భూపెల్లి మొగిళి, తూటి లక్ష్మణ్,సారయ్య,మేరుగు రమేశ్, ఇనుముల శ్రీనివాస్, దుబాసి లెనిన్, చంద్రయ్య, సట్ల లింగయ్య పాల్గొన్నారు.



మంథని రూరల్ : వెంకటాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



మంథని: ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆరెపల్లి కుమార్



కమాన్‌పూర్ : జూలపల్లిలో మ్యానిఫెస్టోను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ముత్తారం: ఓడేడ్ హనుమాన్ ఆలయం వద్ద బీఆర్ఎస్ నాయకులు

# దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



ప్రచారం చేస్తున్న నాయకులు

మంథని, నవంబర్1: దుబ్బాకలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై కత్తితో దాడి చేసిన వారిపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మంథని ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్ వినతి పత్రాలు అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమయంలో కాంగ్రెస్ నాయకులు బెది రింపులు, హత్యా రాజకీయాలు చేస్తున్నారని, ధి కారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు దిగజారుడు రాజ కీయాలు చేస్తున్నారని విమర్శించారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంత్ రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల ప్రచార కమిటీ అధ్య క్షుడు సెగ్గెం రాజేశ్ , బీఆర్ఎస్ మండల ఉపాధ్య క్షుడు వేల్పుల గట్టయ్య, పార్టీ సీనియర్ నాయ కులు జంజర్ల శేఖర్,ఏఎంసీ డైరెక్టర్ బాబా, మైనా ర్టీ నాయకులు ఖలీల్ ఖాన్, ఎండీ నజీర్, ఇర్ఫాన్, పీలిక మల్లయ్య, పొయిల తిరుపతి ఉన్నారు.

**బీ ఆర్ఎస్ శ్రేణుల వినతి**

కమాన్ పూర్, నవంబర్ 1: మండల కేంద్రం లోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మోహన్‌రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ హింసా రాజ కీయాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, నాయకులు ఇనగంటి రామారావు, మేకల సంపత్ యాదవ్, తాటికొండ శంకర్, గడప కృష్ణమూర్తి, గుర్రం లక్ష్మీమల్లు, పెండ్లి నారా యణ, పంతకాని రవి, బొల్లపెల్లి దశరథం, జంగ పెల్లి రవి, పిట్టల తిరుపతి, కమ్మగోని అనిల్ గౌడ్ లతో పాటు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా వేస్తున్న పుట్ట మధు, ఈద శంకర్‌రెడ్డి

# రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

మహాముత్తారం, నవంబర్1: మహా ముత్తారం మండలం ములుగుపల్లి గ్రామానికి చెందిన 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, బీఆర్ఎస్ మంథని ఎన్నికల ఇన్‌చార్జి, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ దూలం మల్లయ్యగౌడ్, సోషల్‌మీడియా మండల ఇన్‌చార్జి కొర్రోళ్ల శ్రీనివాస్, వార్డు సభ్యుడు సమ్మయ్య పాల్గొన్నారు.